విలేకరులు కావలెను

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
R N I No. APTEL/2012/53127

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

9703247143

TELANGANA VANI TELUGU DAILY

తెలంగాణ వాణి

R N I No. APTEL/2012/53127

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA

ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 215 | మంగళవారం 13.10. 2026 | ఎడిటర్ः జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

భూ మాఫియాకు, డ్రగ్స్ దందాకు బీజేపీ సర్కారు అండ

- ఆక్రమణలు, కబ్జాలతో గోవాలో భూములు అన్యాక్రాంతం
- డ్రగ్స్‌తో తప్పుదారి పడుతున్న రాష్ట్ర యువత
- ఈ పరిస్థితులన్నీ మారాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి
- గోవా సభలో సీఎం రేవంత్‌రెడ్డి



, హైదరాబాద్: గోవాలో భూముల అన్యా క్రాంతం, డ్రగ్స్ దందాకు బీజేపీ ప్రభుత్వం అండగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆక్రమణలు, కబ్జాలతో భూములు అన్యాక్రాంతం అయ్యాయని, మరోవైపు డ్రగ్స్ వ్యాపారానికి బీజేపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇవ్వడంతో యువత తప్పుదారి పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను సరిచేయాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. గోవాలో భూముల అన్యాక్రాంతం, పర్యావరణం, సంస్కృతి, వారసత్వం, స్థానిక గుర్తింపును పరిరక్షించాలనే లక్ష్యంతో గోవా కాంగ్రెస్ నిర్వహిస్తున్న 'గోయ్ రాఖోన్' యాత్రలో భాగంగా ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం పాల్గొని ప్రసంగించారు.

అందుకే 'ప్రాపర్టీ సావంత్' అంటున్నారు..

'గోవా ప్రజలు బీజేపీ పాలనతో విసిగిపోయారు. మరోసారి ఆ పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక ప్రజలు తమ ప్రాంతంలోనే పరాయివారిగా మారే పరిస్థితి ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ గోవాకు రావాల్సి ఉన్నప్పటికీ, ఢిల్లీలో నిరసన కార్య క్రమాల నేపథ్యంలో రాలేకపోయారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రతినిధిగా నన్ను గోవాకు పంపించారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ రాష్ట్రా న్ని అభివృద్ధి చేయకుండా ఆస్తులను ఇతరులకు అప్పగించే పనిలో ఉన్నారు.అందుకే ప్రజలు ఆయన్ను 'ప్రాపర్టీ సావంత్' అని పిలు స్తున్నారు. 'నషా ముక్త్ భారత్' గురించి మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గోవాలో ఈ సమస్యను ఎందుకు అరికట్టడం లేదు? అనేది ప్రజలు ఆలోచించుకోవాలి. గోవా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి..' అని రేవంత్‌రెడ్డి అన్నారు.


2027 రుతుపవనాల నాటికి గోవాలో కాంగ్రెస్ సర్కార్!

'రావణుడు బీజేపీ అయితే, రాముడు కాంగ్రెస్. బీజేపీని ఓడించాలంటే ప్రజలంతా కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలి. గోవా ప్రజలు రెండుసార్లు బీజేపీని నమ్మి మోసపోయారు. మూడోసారి ఆ పార్టీని నమ్మొద్దు. గోవాలో కాంగ్రెస్‌కు కాకుండా ఇతర పార్టీలకు ఓటు వేసినా అది చివరకు బీజేపీకే ప్రయోజనం చేకూరుస్తుంది. జ్ఞానేశ్ కుమార్ పేరుతో పేదల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోంది. పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారు. గోవాలో.. కాంగ్రెస్ పార్టీ కోసం కాదు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలి. దేశంలో నైరుతి రుతుపవనాలు తొలుత కేరళలో ప్రవేశించి, ఆ తర్వాత గోవాకు చేరుకుంటాయి. 2026 రుతుపవనాల సమయంలో కేరళంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. 2027 రుతుపవనాల నాటికి గోవాలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది..' అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. గోవా నుంచి ఢిల్లీ ఎర్రకోట వరకు త్రివర్ణ పతాకం ఎగరడం ఖాయమని అన్నారు.



ఆర్థిక శాస్త్రంలో ఇద్దరికి నోబెల్

- స్థూల ఆర్థిక స్థిరత్వంపై పరిశోధనకు గుర్తింపు
- ఈ ఏడాది నోబెల్ పురస్కారాల ప్రకటనల్లో ఇదే చివరిది



హైదరాబాద్ తెలంగాణ వాణి)

ఆర్థిక శాస్త్రంలో 2026 సంవత్సరానికిగాను ఇద్దరికి నోబెల్ బహుమతి వరించింది. అమెరికా ఆర్థికవేత్తలు రాబర్ట్ ఇ. హాల్, మైఖేల్ వుడ్‌ఫోర్డ్‌కు నోబెల్ కమిటీ పురస్కారం ప్రకటించింది. స్థూల ఆర్థిక స్థిరీకరణకు సూక్ష్మ ఆర్థిక పునాదులు అనే అంశంపై వీరు చేసిన పరిశోధనలకు గుర్తింపు దక్కింది. సోమవారం స్టాక్‌హోమ్‌లో రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఆ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ ఏడాది నోబెల్ పురస్కారాల ప్రకటనల్లో ఇదే చివరిది.

ఆర్థిక స్థిరత్వానికి కొత్త నమూనాలు

ఏ దేశ ఆర్థిక వ్యవస్థలోనైనా వృద్ధి, మందగమనం సహజం. కొన్ని సందర్భాల్లో ఉత్పత్తి, వినియోగం పెరిగి ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకుంటాయి. మరికొన్ని సందర్భాల్లో ద్రవ్యోల్బణం పెరగడం, పెట్టుబడులు తగ్గడం, నిరుద్యోగం అధికమవడం వంటి పరిణామాలు ఎదురవుతాయి. ఇలాంటి పరిస్థితులను నియంత్రించేందుకు ప్రభుత్వాలు, కేంద్ర బ్యాంకులు వివిధ ఆర్థిక విధానాలను అమలు చేస్తుంటాయి. అయితే, ఏ సమయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నది కీలకం. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని రాబర్ట్ ఇ. హాల్, మైఖేల్ వుడ్‌ఫోర్డ్ ఆర్థిక నమూనాలను అభివృద్ధి చేశారు. వారి పరిశోధనలు ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకునే మార్పులను అర్థం చేసుకోవడానికి, విధాన నిర్ణయాల ప్రభావాన్ని అంచనా వేయడానికి ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా ద్రవ్యోల్బణం, ఉత్పత్తి, వినియోగం వంటి అంశాల మధ్య సంబంధాలను మాత్రమే పరిశీలించకుండా, వ్యక్తులు, కుటుంబాలు, వ్యాపార సంస్థలు తీసుకునే నిర్ణయాలు మొత్తం ఆర్థిక వ్యవస్థపై ఎలా ప్రభావం చూపుతాయో వివరించేందుకు వీరి పరిశోధనలు దోహదపడ్డాయి. గతంలో ఆర్థిక వ్యవస్థలోని

ఫార్ములా ఈ కార్ రేసు.. కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్



హైదరాబాద్: నాంపల్లి ఏసీబీ కోర్టులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్ వేశారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో ఏ1 గా చార్జ్‌షీట్‌లో తన పేరును తొలగించాలంటూ పేర్కొన్నారు. నిందితుల జాబితా నుండి తన పేరు తప్పించాలన్నారు. తాను అవినీతి చేసినట్లు ఏసీబీ అధికారులు నిరూపించలేకపోయారని కనుక ఈ కేసు నుండి తనను తప్పించాలని కోరుతూ కేటీఆర్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ విచారణను నాంపల్లి కోర్టు విచారణను వచ్చే నెల కు వాయిదా వేసింది.కాదా ఇదివరకే ఫార్ములా ఈ కార్ రేసులో కేటీఆర్‌ను ఏసీబీ కోర్టు ఏ1 నిందితుడిగా చేర్చింది. ఈ కేసులో ఇప్పటికే కేటీఆర్ రెండు సార్లు కోర్టు విచారణకు హాజరయ్యారు.

కోడలి బంధువులతో ప్రాణహాని

- క్యాన్సర్ బాధితురాలైన మహిళపై కోడలి బంధువుల పాశావిక దాడి?
- తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తనకు రక్షణ కల్పించాలని వేడుకోలు
- బాధితురాలికి న్యాయం జరిగేనా?







పాల్వంచ అక్టోబర్ 12 (తెలంగాణ వాణి)

క్యాన్సర్‌తో బాధపడుతూ తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న ఓ మహిళపై కోడలి కుటుంబ సభ్యులు దాడికి పాల్పడిన ఘటన పాల్వంచ సోనియా నగర్ లో చోటుచేసుకుంది. గంగారం తండా, సింగరేణి గ్రామం ఖమ్మం జిల్లాకు చెందిన అజ్మీరా సక్రి తన కొడుకు అజ్మీరా రాజు ఇంటికి వచ్చింది. భార్య భర్తల మధ్య జరిగిన గొడవను మనసులో పెట్టుకున్న కోడలు నాగమణి సోదరుడు బానోత్ కిషోర్ తో పాటుగా బంధువులైన బానోత్ నిఖిల్, బానోత్ నగేష్ లు రాజుపై దాడి చేస్తుంటే అడ్డుకున్నందుకు తన తలపై రాయితో దాడి చేసి కిందపడేసి విచక్షణరహితంగా కాళ్లతో కొట్టారని తెలిపింది. ఇప్పటికే ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న మహిళపై మానవత్వం మరిచి దాడిచేసిన వారిపై పాల్వంచ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేసారన్నారు.

తీవ్ర అనారోగ్యంతో ఉన్న తన తల్లిపై రాయితో దాడి చేయడమే కాక నెత్తుటి మడుగులో ఉన్నప్పటికీ కనికరం లేకుండా కాళ్లతో కొడుతూ ఎప్పటికైనా మా చేతిలో చావాల్సిందే అంటూ బెదిరించిన వారిపై పోలీసులు కేసులు పెట్టిన మిమ్మల్ని వదిలేది లేదు మమ్మల్ని ఎవరు ఎం చేయలేరంటు దర్జాగా రోడ్లమీద తిరుగుతున్నారని, క్యాన్సర్ తో బాధపడుతున్న తన తల్లి గుక్కెడు మంచినీళ్లు తాగటానికి కూడ ఇబ్బంది పడుతుందని అదే దాడిలో గాయపడిన అజ్మీరా రాజు ఆవేదన వ్యక్తం చేసాడు.

దాడిచేసి దర్జాగా తిరుగుతున్నారు...

తన తల్లిపై దాడికి పాల్పడ్డ వారు బయట తిరుగుతుంటే తన తల్లి మంచంపై నుండి లేచి కాలకృత్యాలకు వెళ్లేందుకు కూడ తీవ్రంగా ఇబ్బంది పడుతుందని బాధితురాలి కుమార్తె రాధ ఆవేదన వ్యక్తం చేస్తోంది. దాడి ఘటన అనంతరం ప్రాణ భయంతో ఉన్న తన తల్లి అజ్మీరా సక్రి, సోదరుడు అజ్మీరా రాజు లను జగ్గుతండాలోని తన ఇంట్లోనే ఉన్నారని పోలీసులు దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె వేడుకున్నారు.



బస్సుల్లో దసరా రద్దీ

- ప్రయాణికుల అవసరాలకు తగినట్లుగా అదనపు బస్సు సర్వీసులు
- ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి
- అధికారులకు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి ఆదేశాలు
- తొలి 3 రోజుల్లోనే కోటి నలభై లక్షల మంది ప్రయాణం

హైదరాబాద్ తెలంగాణ వాణి)

దసరా పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల రవాణా సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) నడుపుతున్న ప్రత్యేక బస్సు సర్వీసులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దసరా పండుగ రద్దీ నిర్వహణ మరియు అదనపు బస్సుల ఆపరేషన్లపై టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి సోమవారం - మిగతా 2 లో..

30వ అంతస్తు నుంచి దూకి.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య


హైదరాబాద్ తెలంగాణ వాణి)

గచ్చిబౌలి పరిధిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. నానక్‌రామ్‌గూడలో భవనం 30వ అంతస్తు నుంచి భరత్(29) దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. భవనం కింద కారుపై పడిన భరత్‌ను సెక్యూరిటీ సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు చనిపోయినట్లు వైద్యులు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. భరత్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని గోల్ఫ్ ఎడ్జ్ అపార్ట్‌మెంటులో అద్దెకు దిగాడు. మృతుడి బంధువు కిశోర్ ఫిర్యాదుతో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు.

రాహుల్ మతి లేకుండా మాట్లాడుతున్నారు..

హైదరాబాద్ తెలంగాణ వాణి)

ఎస్ఐఆర్ ప్రక్రియపై రాహుల్ గాంధీ మతిలేకుండా మాట్లాడుతు న్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఢిల్లీలో కాంగ్రెస్ నిరనసలు చేస్తున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో (సోమవారం) ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రాజ్యాంగ సంస్థలపై రాహుల్ బ్లాక్ మెయిల్ చేస్తు న్నారన్నారు. ఎంపీ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూకలను వెంట తీసుకొని సుప్రీం కోర్టుకు వెళ్లడం ఏమిటి?సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి క్లియర్‌గా వ్యక్తిగతంగా కలవలేను అని చెప్పారు.మూకలను వెంట వేసుకొని రాహుల్ సుప్రీంకోర్టు ముట్టడికి వెళ్తారా..! దేశంలో ఇప్పటికే ఎనిమిది సార్లు ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగింది. మర్చిపోయారా? అని అడిగారు. రాష్ట్రంలో నీరు, కరెంట్ లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే రేవంత్ సర్కార్ గాలికి వదిలేసిందని. ఒకప్పుడు కాంగ్రెస్ దేశంలో దొంగ ఓట్లు ఉన్నాయని చెప్పింది మర్చిపోయిందా అని అడిగారు.



ఆర్టీసీ -మెట్రో కామన్ పాస్ ఛార్జీల పునఃపరిశీలన

- ప్రజల ఫిర్యాదుల నేపథ్యంలో ఛార్జీల సమీక్షకు ప్రభుత్వం నిర్ణయం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు త్వరలో ఉన్నతాధికారులతో సమావేశం

2

జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్‌కు సన్మానం

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్



వనపర్తి : అక్టోబర్ 12, (తెలంగాణ వాణి ప్రతినిధి)

వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ను బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ బీజేపీ జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ గోపీనాథ్, పట్టణ అధ్యక్షులు బత్తిని మధు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నక్క మహేష్ మాట్లాడుతూ - రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న సేవలు అమోఘమని కొనియాడారు.వనపర్తి జిల్లాలో రక్త కొరత లేకుండా నిరంతరం రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ప్రభుత్వ ఆసుపత్రులకు రక్తం అందించడం. ఉచిత వైద్య శిబిరాలు, కంటి పరీక్షలు, పేదలకు ఉచిత మందుల పంపిణీ. ప్రమాదాలు, కరోనా లాంటి విపత్కర సమయాల్లో ఆహారం, మందులు, ఆక్సిజన్ సేవలు అందించడంలో ముందుండటం.యువతకు, విద్యార్థులకు, పోలీసులకు ప్రథమ చికిత్స పై అవగాహన, శిక్షణ ఇవ్వడం అనాథలు, వృద్ధులకు సేవ, పేద విద్యార్థులకు సహాయం.రెడ్ క్రాస్ అంటేనే మానవత్వం. కులం, మతం, పార్టీలకు అతీతంగా సేవ చేసే ఈ సంస్థకు బీజేపీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని నక్క మహేష్ తెలిపారు.రెడ్ క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ బీజేపీ నాయకుల ఆత్మీయ సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో బీజేపీతో కలిసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.

టీయూడబ్ల్యూజే హెచ్-143 డివిజన్ అధ్యక్షుడిగా నిమ్మల సారయ్య

మొగుళ్లపల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) భూపాలపల్లి డివిజన్ అధ్యక్షుడిగా నిమ్మల సారయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రెటరీలుగా వేముల నవీన్, బండారి రమేష్ ఎన్నికైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణ తెలిపారు. సోమవారం రేగొండ మండలం కొడవటంచలో జిల్లా కమిటీ కన్వీనర్ మంతెన సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. సమావేశంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీడీ మంజులాదేవి



మొగుళ్లపల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):

మొగుళ్లపల్లి మండలంలోని మొగుళ్లపల్లి, పిడిసిల్ల గ్రామాల్లో సోమవారం ఉపాధి హామీ పనులను ఏపీడీ మంజులాదేవి పరిశీలించారు. జాబ్ కార్డులు ఉన్న కూలీలందరూ పనులకు హాజరుకావాలని సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 6 నుంచి 10 గంటలలోపు పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలో 200 మందికి పైగా కూలీలు పనుల్లో పాల్గొనేలా చూడాలని, కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీవో మాధవి, ఈసీ రాము, సాంకేతిక సహాయకుడు నిరంజన్, క్షేత్ర సహాయకురాలు శోభారాణి, మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి, కూలీలు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి పూజలు

పాల్గొన్న రాజా రాందేవరావు, అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు



వనపర్తి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)

వనపర్తిలోని రాజా బంగ్లా ఆస్థాన మందిరంలో జరుగుతున్న దేవీ నవరాత్రి పూజల్లో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. పూజల అనంతరం రాజా రాందేవరావును శాలువాతో సత్కరించారు. వనపర్తి అభివృద్ధికి రాజా కుటుంబం బస్టాండ్, పాఠశాలలు, పాలిటెక్నిక్, పార్కుల కోసం స్థలాలు అందించి సేవ చేసిందని డాక్టర్ సతీష్ యాదవ్ తెలిపారు. దసరా ఉత్సవాలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఐక్యవేదిక తరపున ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా సతీష్ యాదవ్ తోపాటు మాజీ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కాంగ్రెస్ వెంకటేశ్వర్లు, టిడిపి కొత్త గొల్ల శంకర్, బిజెపి రవి, లోక్‌సత్తా రాజ్ కుమార్, గిరిజన సంఘం తిరుపతి నాయక్, రామస్వామి, సుధాకర్, సాయికుమార్, శివకుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జూలూరుపాడు పత్తి మార్కెట్ యార్డ్ ప్రారంభం

రైతుల కష్టాలు తీర్చడమే లక్ష్యం: ఎమ్మెల్యే రాందాస్ నాయక్

జూలూరుపాడు, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):



జూలూరుపాడు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పత్తి మార్కెట్ యార్డును వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం ఘనంగా ప్రారంభించారు. గతంలో పత్తి విక్రయాల కోసం ఏన్కూరు మార్కెట్‌పై ఆధారపడాల్సి వచ్చేదని, కొత్త మార్కెట్‌తో స్థానిక రైతులకు ఇబ్బందులు తగ్గుతాయని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, మార్కెట్ సదుపాయంతో పత్తి విక్రయాలు సులభతరమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి, ఏన్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరామ్ నాయక్, మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, ప్రజాప్రతినిధులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

తెల్లాపూర్ శివారులో అక్రమ నీటి వ్యాపారంపై అధికారుల మౌనం!

ఫిర్యాదు చేసి 15 రోజులు గడిచినా స్పందన కరువు



తెల్లాపూర్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):

తెల్లాపూర్ శివారు ప్రాంతంలో భూగర్భ జలాలను భారీ మోటార్లతో తోడుతూ, ట్యాంకర్ల ద్వారా తరలించి వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాల అక్రమ తోడకాన్ని అరికట్టాలని కోరుతూ సెప్టెంబర్ 28, 2026న సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. అయితే 15 రోజులు గడిచినా రామచంద్రాపురం రెవెన్యూ అధికారుల నుంచి స్పందన లేదని పేర్కొన్నారు. ఒకవైపు నీటి కొరతపై ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో, మరోవైపు భూగర్భ జలాలను ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికుల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, నీటి తోడకానికి సంబంధించిన అనుమతులను పరిశీలించాలని, అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వైరా సమగ్ర అభివృద్ధే నా ధ్యేయం

- మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ
- సాధారణ సమావేశంలో 31 అంశాలకు ఆమోదం



వైరా, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):

వైరా మున్సిపాలిటీని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ తెలిపారు. సోమవారం నిర్వహించిన పురపాలక సంఘం సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. సమావేశ ఎజెండాలోని 32 అంశాల్లో 31 ఆమోదం పొందగా, టేబుల్ ఎజెండాలో ప్రవేశపెట్టిన నాలుగు అంశాల్లో మూడింటికి ఆమోదం లభించింది. ప్రతి వార్డుకు లక్ష రూపాయలతో గ్రావెల్ పనులు, గాంధీ చౌక్ అభివృద్ధి, ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ఎస్సీ సెల్ అధ్యక్షుడికి అవమానం!

మండల సమావేశాలకు ఆహ్వానం లేదా? దళిత నాయకులకు ప్రాధాన్యత ఏది?

జూలూరుపాడు, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):



కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమితులైన మంద బాబు, పార్టీ మండల స్థాయి సమావేశాలకు తనను ఆహ్వానించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదవి ఇచ్చి గౌరవించాల్సిన నాయకత్వం, సమావేశాలకు పిలవకపోవడం ద్వారా తనను అవమానిస్తోందని పేర్కొన్నారు.పార్టీ కోసం పనిచేసే దళిత నాయకులకు సమావేశాల్లో చోటు కల్పించకపోతే ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి ఇచ్చిన ప్రయోజనం ఏమిటని మంద బాబు ప్రశ్నించారు. పార్టీ సమావేశాలకు ఎస్సీ సెల్ నాయకులను ఆహ్వానించి, దళిత నాయకులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని కోరారు. ఈ వ్యవహారంపై పార్టీ నాయకత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పోట్రు కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మినేని వెంకటేశ్వర్లు



తల్లాడ, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి)

పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పోట్రు శ్రీనివాసరావు తండ్రి ప్రకాష్‌రావు మృతి చెందడంతో, సోమవారం నిర్వహించిన దశదిన కార్యక్రమానికి అన్నారుగూడెం గ్రామ సీనియర్ నాయకుడు, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) హాజరయ్యారు. ప్రకాష్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరసాని నరసింహారావు, ముస్లిం మైనారిటీ నాయకుడు షేక్ యాకుబ్ పాషా, పడాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

పొల్కి చెరువు కలుషితం నివారించాలి

పాన్‌గల్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో గల పొల్కి చెరువు నీరు కలుషితం కాకుండా నివారించాలని డిమాండ్ చేస్తూ పాన్‌గల్ గ్రామ వాస్తవ్యుడు, సచివాలయ సెక్షన్ ఆఫీసర్ మంగదొడ్డి శ్రీనివాసులు సోమవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం ఇన్‌చార్జ్ అసిస్టెంట్ సెక్రటరీ చౌహాన్ రాథోడ్‌కు, అదేవిధంగా ప్రిన్సిపల్ సెక్రటరీ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సమీపంలో ఉన్న పొల్కి చెరువు ఒకప్పుడు నిండు గర్భంలా నీటితో తొణికిసలాడుతూ, గలగల పారే అలుగు నీటి శబ్దాలతో ఎంతో ఆహ్లాదకరంగా ఉండేదన్నారు. నేడు పొల్కి చెరువులో వరాహాల సంచారంతో నీరు కలుషితమై, భరించలేని దుర్గంధం వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పొల్కి చెరువు పరిరక్షణకు వరాహాలను నియంత్రించి, నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.



టేకులపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాఠశాలకు 10 ఫ్యాన్లు అందజేసిన 2002--03 బ్యాచ్ విద్యార్థులు

టేకులపల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి)

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ ఉపాధ్యాయులు వాసు,లాలు,మాధవరావు, భావనారాయణ, నారయ్య, అటెండర్ మక్బుల్ హాజరయ్యారు.పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు వారికి ఘనంగా స్వాగతం పలికి శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ అజ్మీర జగన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఐక్యతను కొనియాడారు.23 ఏళ్ల తర్వాత కూడా పాఠశాలను,గురువులను మరువకపోవడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పూర్వ విద్యార్థులు సర్వేష్,లాలయ్య,బాలాజీ,రవి,ప్రకాష్,సతీష్,రాజు,నరేష్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం తాము చదువుకున్న పాఠశాలకు 10 ఫ్యాన్లు అందజేశారు

అట్టహాసంగా ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి)

రోజువారీ యాంత్రిక జీవనం, నిరంతర పని ఒత్తిళ్ల నుంచి ఉపశమనం పొందేందుకు ఆహ్లాదకరమైన వినోద వేదికలు ఎంతో అవసరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. దసరా, దీపావళి తదితర పండుగల సీజన్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లిలో బాబా ట్రేడ్ ఫేర్స్ పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన బాహుబలి 'ఎగ్జిబిషన్'ను సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపేందుకు, చిన్నారులకు చక్కని ఆటవిడుపును అందించేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. పట్టణ, గ్రామీణ ప్రజలు ఒకే చోట వివిధ రకాల వస్తువులను కొనుగోలు చేయడంతో పాటు మంచి వినోదాన్ని పొందేందుకు ఇది చక్కటి అవకాశమని పేర్కొన్నారు. మొత్తం 45 రోజుల పాటు కొనసాగే ఈ ప్రదర్శనను ప్రజలు, చిన్నారులు వినియోగించుకుని మానసిక ఉల్లాసాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కోర్స వీరబాబు, పడిగ రాంబాబు, కళ్యాణి, లక్ష్మినర్సు, కనకరాజు, అజ్మీరా లైలా, బానోత్ రాణి, స్థానిక ఎస్సై అఖిల, ఎగ్జిబిషన్ నిర్వాహకులు షఫి, రమణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ అధ్యక్షుడు నిజాముద్దీన్‌కు ఘన సన్మానం

తల్లాడ, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):



కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ తల్లాడ మండల అధ్యక్షుడిగా నియమితులైన షేక్ నిజాముద్దీన్‌ను సోమవారం తల్లాడ ముస్లిం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మత పెద్దలు సదర్ అక్బర్, మౌలానా ముజిద్ రెహమాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు శాలువాలతో సత్కరించారు. మైనార్టీలకు పార్టీ గుర్తింపు కల్పించడం సంతోషకరమని పేర్కొంటూ, ముస్లింల సమస్యల పరిష్కారానికి నిజాముద్దీన్ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండీ ముస్తఫా, పటాన్ నాగులుమీరా, షేక్ నిజాముద్దీన్, డాక్టర్ సైదా ఖాజా మియా, షేక్ చాంద్ పాషా, జానీ, షేక్ జానీమియా, కాసింసా గిద్దే, మాజీ నాయక్ సదర్ షేక్ మెహరాజ్, షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌కు జాతీయ స్థాయి పురస్కారం

ధన్‌ధాన్య కృషి యోజన అమలులో అవార్డు అందుకున్న కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

అచ్చంపేట, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి న్యూస్ ప్రతినిధి):



ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకం అమలులో విశేష ప్రతిభ కనబరిచిన నాగర్‌కర్నూల్ జిల్లాకు జాతీయ స్థాయి పురస్కారం లభించింది. సోమవారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అవార్డును అందుకున్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం జిల్లా యంత్రాంగం చేపట్టిన కార్యక్రమాలకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులకు పలువురు అభినందనలు తెలిపారు.


నూతన దంపతులను ఆశీర్వదించిన కోడూరి వీరకృష్ణ



తల్లాడ, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):

తల్లాడ మండలం రంగంబంజర గ్రామానికి చెందిన ప్రముఖ మామిడి వ్యాపారి షేక్ ఇస్మాయిల్ కుమారుడు షేక్ ఖరీమ్, నేహాల వివాహం కోదాడ పట్టణంలోని రంగా సీతమ్మ ఫంక్షన్ హాల్‌లో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు హాజరైన బీఆర్ఎస్ మండల నాయకుడు కోడూరి వీరకృష్ణ నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విలసాగరం వెంకటరావు, శ్రీనివాసరావు, కోడూరి సత్యనారాయణ, రంగారావు పాల్గొన్నారు.

ప్రకాష్‌రావుకు నివాళులర్పించిన సండ్ర వెంకట వీరయ్య



తల్లాడ, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):

తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన ప్రోటు ప్రకాష్‌రావు దశదిన కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జీవీఆర్, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాగంటి నాగులు, జంగా చిన్న వెంకటరెడ్డి, కోపిల కనకయ్య, చల్లా వెంకటేశ్వరరావు, మండేపూడి ప్రసాద్, గోపిశెట్టి ప్రసాద్, అమరనేని నాగయ్య, కొండ బసవయ్య, కొండ యేశోబు, కందుల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం అమలులో కలెక్టర్ అంకిత్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

- సమర్థవంతమైన అధికారులతోనే సామాన్యులకు న్యాయం
- కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన సమాచార హక్కు చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవ రాజు

కొత్తగూడెం, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి)



సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ పనితీరు కనబరిచి రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్‌కు సమాచార హక్కు చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవ రాజు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన సమాచార హక్కు వారోత్సవాలు--2026 కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కలెక్టర్ అవార్డు స్వీకరించడం జిల్లాకు గర్వకారణమన్న ఆయన ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంతో పాటు సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం చూపిన చొరవకు గుర్తింపు ఈ పురస్కారం అన్నారు. సమర్థవంతంగా పనిచేసే అధికారుల వల్లే సామాన్య ప్రజలకు న్యాయం జరిగే అవకాశాలు మెరుగుపడతాయని, సమాచార హక్కు చట్టం స్ఫూర్తిని ఆచరణలో చూపిస్తూ ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ కు అందిన ఈ అవార్డు భవిష్యత్తులోనూ పారదర్శక పాలనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత ప్రోత్సాహాన్నిస్తుందని పొన్నెకంటి సంజీవ రాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

కాంగ్రెస్ 'భీష్ముడు'... ఇక లేరు...!

పెద్దపల్లి,అక్టోబర్,12(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కురు వృద్ధుడు, కాంగ్రెస్ పార్టీలో 'భీష్ముడి'గా అందరూ పిలుచుకునే పెంద్రూ హన్మాన్ రెడ్డి (78) సోమవారం ఉదయం తన ఇంటిలో ఆనారోగ్యంతో మరణించారు. గత కొంతకాలంగా ఆయన వైద్య చికిత్స పొందుతున్నారు. పార్టీకి, మండల, గోలివాడ ప్రజలకు పెద్ద దిక్కు ఇక లేరని తెలియడంతో అందరిలో విషాదాన్ని నింపింది. హన్మాన్ రెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా, మేడిపల్లి 'ప్యాక్స్' చైర్మన్ గా కొనసాగుతున్నారు. గత 4 దశాబ్దాలుగా కాంగ్రెస్ లోనే ఉంటూ గోలివాడ సర్పంచిగా, పార్టీ మండల అధ్యక్షుడిగా పదవులు చేపట్టారు. గోలివాడ సమ్మక్క, సారాలమ్మ జాతర వ్యవస్థాపకుడైన హన్మాన్ రెడ్డి చాలాసార్లు జాతర కమిటి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి, జాతర ప్రాంగణాన్ని, గ్రామాన్ని అభివృద్ధి చేశారు. 'జాతర అంటే హన్మాన్ రెడ్డి... హన్మాన్ రెడ్డి అంటే జాతర' అనేలా ఆయన కష్టపడ్డారని సమ్మక్క సారలమ్మ జాతర భక్తులు ఆయనను గుర్తు చేసుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శుల పోలీసు తనిఖీలకు వేగం



కరీంనగర్‌టౌన్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసు క్రమబద్ధీకరణకు సంబంధించి పోలీసు తనిఖీలను త్వరితగతిన పూర్తి చేయాలని పోలీసు కమిషనర్ గౌస్ ఆలం ఆదేశించారు. ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్‌కు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సమితి కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్విందర్ సింగ్, గూడ ప్రభాకర్‌రెడ్డి, లవకుమార్, జీవన్‌రెడ్డి, అజయ్, ఆనంద్, రాకేష్, ప్రభాకర్ తదితర ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ధాన్యం ఆరబెట్టుకునేందుకు మార్కెట్ యార్డులో స్థలం కేటాయించాలి

కలెక్టర్ హైమావతికి బీఆర్ఎస్ నాయకులు, రైతుల వినతి



హుస్నాబాద్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ఆర్‌సీ)

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రైతులకు అనుమతి కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ హైమావతికి బీఆర్ఎస్ నాయకులు, రైతులు వినతిపత్రం అందజేశారు. హుస్నాబాద్ పర్యటనకు వచ్చిన కలెక్టర్‌ను కలిసి రైతుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో పొలాల వద్ద కల్లాలు ఉండేవని, ప్రస్తుతం హుస్నాబాద్ మున్సిపాలిటీగా మారడంతో ఉపాధి హామీ పథకం కింద కల్లాల నిర్మాణానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు సరైన స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మార్కెట్ యార్డులో స్థలం కేటాయించకపోతే రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ యార్డులో ధాన్యం ఆరబెట్టుకునేందుకు వెంటనే అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జునరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పేరుక భాగ్యరెడ్డి, సీనియర్ నాయకులు అయిలేని శంకర్‌రెడ్డి, సూరంపల్లి పరశురాములు, గుగులోతు తిరుపతి నాయక్, ఇరుగు రమేష్, మిలకూరి రవీందర్, రైతులు గుర్రాల సంజీవరెడ్డి, కాయిత రవీందర్‌రెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వేయకుంటే ఉద్యమమే!

- **నెల రోజుల్లో పనులు ప్రారంభించాలి**
- **ప్రజావాణిలో బీఆర్ఎస్ నాయకుల వినతి**

తిమ్మాపూర్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)



తిమ్మాపూర్ మండలంలోని పోలంపల్లి--గట్టుదుద్దెనపల్లి రహదారిని వెంటనే పునరుద్ధరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కమ్మం కృష్ణ మాట్లాడుతూ.. వరంగల్ జాతీయ రహదారి నిర్మాణ పనుల కోసం డీబీఎల్ కంపెనీ భారీ వాహనాలతో మట్టి తరలించడంతో రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని ఆరోపించారు. త్వరలో వరి కోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ధాన్యాన్ని తరలించేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి నెల రోజుల్లోగా రహదారి పనులు ప్రారంభించాలని కోరారు. నిర్దేశిత గడువులోగా పనులు చేపట్టకపోతే ప్రజలతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోద శ్రీనివాస్, నూనె రాజు, మహ్మద్ రఫీక్, పడాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు మెగా మాక్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం ఈ నెల 22న గోదావరిఖనిలో మెగా మాక్ ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి వరుసగా రూ. 10 వేలు, రూ. 5 వేలు, రూ. 2 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. మొదటి 100 మంది అభ్యర్థులకు ఉచిత ఫిజికల్ ట్రైనింగ్‌తో పాటు భోజనం, వసతి కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు "ఈ లింక్ ద్వారా" (https://forms.gle/EwsqCLeErjgEPTih6) ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 7780543055, 8886304040 నంబర్లను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

ఆహ్లాదంతోనే మానసిక ప్రశాంతత

- **నిరంతర ఒత్తిళ్ల నుంచి కాస్త విరామం..ఆహ్లాద**
- **ప్రజలు, చిన్నారులకోసమే వినోద వేదికల ఏర్పాటు**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**
- **లక్ష్మీదేవిపల్లిలో బాబా ట్రేడ్ ఫేర్స్ ఎగ్జిబిషన్'ను ప్రారంభం**

కొత్తగూడెం, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి)



రోజువారీ యాంత్రిక జీవనం, నిరంతర పని ఒత్తిళ్ల నుంచి ఉపశమనం పొందేందుకు ఆహ్లాదకరమైన వినోద వేదికలు ఎంతో అవసరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. దసరా, దీపావళి తదితర పండుగల సీజన్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లిలో బాబా ట్రేడ్ ఫేర్స్ పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన బాహుబలి 'ఎగ్జిబిషన్'ను సోమవారం



ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపేందుకు, చిన్నారులకు చక్కని ఆటవిడుపును అందించేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. పట్టణ, గ్రామీణ ప్రజలు ఒకే చోట వివిధ రకాల వస్తువులను కొనుగోలు చేయడంతో పాటు మంచి వినోదాన్ని పొందేందుకు ఇది చక్కటి అవకాశమని పేర్కొన్నారు. మొత్తం 45 రోజుల పాటు కొనసాగే ఈ ప్రదర్శనను ప్రజలు, చిన్నారులు వినియోగించుకుని మానసిక ఉల్లాసాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కోర్స వీరబాబు, పడిగ రాంబాబు, కళ్యాణి, లక్ష్మినర్సు, కనకరాజు, అజ్మీరా లైలా, బానోత్ రాణి, ఎస్సై అఖిల, ఎగ్జిబిషన్ నిర్వాహకులు షఫి, రమణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

- **15 అడుగుల బతుకమ్మకు ప్రత్యేక పూజలు..**
- **మహిళలతో కలిసి ఆడిపాడిన కోమటిరెడ్డి లక్ష్మి**
- **కుటుంబ సమేతంగా వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

మునుగోడు, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)



మునుగోడు గడ్డపై బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది మహిళలు కుటుంబ సమేతంగా తరలివచ్చి ఆటపాటలతో సందడి చేశారు. ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడగా, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. మునుగోడులోని క్యాంపు కార్యాలయం నుంచి మహిళలతో కలిసి బతుకమ్మలతో వేడుకల ప్రాంగణానికి చేరుకున్న కోమటిరెడ్డి లక్ష్మి, వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 15 అడుగుల భారీ బతుకమ్మకు హారతి ఇచ్చి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో కలిసి వేడుకలను ప్రారంభించారు. గుమ్మడి, తంగేడు, గునుగు, బంతి తదితర పూలతో అలంకరించిన బతుకమ్మల మధ్య మహిళల ఆటపాటలు, జానపద గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు బతుకమ్మ పండుగ ప్రతీక అని కోమటిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ వేడుకలు మహిళల ఐక్యతకు, కుటుంబాల ఆనందానికి నిదర్శనమన్నారు. పల్లె పాటల నుంచి ఆధునిక డీజే పాటల వరకు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బతుకమ్మ ఆడుతున్న మహిళల వద్దకు వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. తమ అభిమాన నాయకుడు తమ మధ్యకు రావడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. వేడుకలకు వచ్చిన మహిళలకు కడుపునిండా భోజనం అందించేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ఆడపడుచులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు సుభిక్షంగా వర్ధిల్లాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలని కోమటిరెడ్డి లక్ష్మి ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. వేడుకల్లో నియోజకవర్గానికి చెందిన మహిళలతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధికి బీజేపీ ప్రజాప్రతినిధుల కృషి!

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 12 (తెలంగాణ వాణి విలేకరి)

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక ్పేట, ఇబ్రహీంపట్నం, కోమటిరెడ్డి, కొండాపూర్,ఎర్దండి గ్రామాల్లో హైమాస్ట్ లైట్లను బీజేపీ జిల్లా అధ్యక్షులు డా. యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.అనూప్ రావు కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ రాపెల్లి సురేష్ బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ తీగల శ్రీధర్ రెడ్డి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ పుస్తెశే మహేందర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గుండేటి శేఖర్ పుస్తేశే రాజారెడ్డి భాస్కర్ రెడ్డి సురకంటి భూమన్న ఏల్లాల జలంధర్ బద్దం రాజశేఖర్ ప్రవీణ్ నాయకులు తదితర నాయకులతో కలిసి ప్రారంభించారు.ఒక్కో హైమాస్ట్ లైట్‌కు రూ. 1,33,000 చొప్పున నిధులు మంజూరు చేశారు.గ్రామాల్లో రాత్రివేళ వెలుగులు నింపుతూ, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.

నిరుపేద కుటుంబానికి రూ.16,753 ఆర్థిక సాయం

దాతలకు మృతుడి కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు

చిగురుమామిడి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి విలేఖరి)



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన బొడ్డు కొమురయ్య ఈ నెల 4న అకాల మరణం చెందడంతో, నిరుపేద కుటుంబానికి అండగా గ్రామస్థులు ముందుకొచ్చారు. రేకొండ వాట్సాప్ గ్రూపు ఆధ్వర్యంలో సేకరించిన రూ. 16,753 నగదును సోమవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.సామాజికవేత్త, కంటి వైద్యుడు తప్పారపు శ్రీనివాస్‌తో పాటు వార్డు సభ్యులు చెంచల నాగరాజు, అడేపు తిరుపతి, చెంచల రవి, ఎలిగేటి శ్రీనివాస్, చంచల సుధాకర్, తెలంగాణ వాణి విలేఖరి జీడి నగేష్ తదితరులు దాతల నుంచి విరాళాలు సేకరించి కుటుంబానికి అందజేశారు. కష్టకాలంలో తమ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచిన దాతలు, సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మృతుడి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి గ్రామస్థులు అందించిన సహకారం పలువురి అభినందనలు అందుకుంది.

తిమ్మాపూర్ సీఐగా అనిల్

తిమ్మాపూర్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)



తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బి. అనిల్‌ను నియమిస్తూ మల్టీ జోన్--1 ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం సీసీఆర్‌బీలో పనిచేస్తున్న అనిల్‌ను తిమ్మా పూర్‌కు బదిలీ చేశారు. ఇక్కడ సీఐగా పనిచేసిన బొల్లం రమేష్ ఇటీవల సస్పెన్షన్‌కు గురికావడంతో ఈ నియామకం చేపట్టారు.

ఔషధ పరిశోధనలపై దృష్టి సారించాలి

వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గండ్ర శ్రీనివాస్‌రెడ్డి



తిమ్మాపూర్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఔషధ పరిశోధనలపై దృష్టి సారించాలని వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గండ్ర శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఫార్మసీ కళాశాలల్లో బి.ఫార్మసీ, ఫార్మా డీ విద్యార్థుల పరిచయ కార్యక్రమాన్ని సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పేదలకు అందుబాటులో ఉండే తక్కువ ఖర్చు ఔషధాల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రయోగశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్ల వినియోగాన్ని అవసరాలకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రతినిధులు, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మారంలో మూడు షాపులకు బహిరంగ వేలం

ధర్మారం, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి)



ధర్మారం మండల కేంద్రంలోని ఇందిర మహిళా క్యాంటీన్ పక్కన ఖాళీగా ఉన్న 2, 3, 4 నంబర్ల మూడు షాపులను నెలవారీ అద్దె ప్రాతిపదికన బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు ఎంపీడీవో వేముల సుమలత తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.10 వేల దరఖాస్తు రుసుమును ఎంపీడీవో, ధర్మారం పేరిట డీడీ రూపంలో చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారాల పంపిణీ ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు జరగగా, పూర్తిచేసిన దరఖాస్తులను ఈ నెల 12 నుంచి 14వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 15న ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి టెండర్‌కు రూ.లక్ష డీడీని డిపాజిట్‌గా జతచేయాలని, వేలంలో గెలిచిన బిడ్డర్ ఒప్పందం చేసుకోవడానికి ముందుకు రాకపోతే డిపాజిట్ మొత్తం తిరిగి చెల్లించబడదని ఎంపీడీవో స్పష్టం చేశారు.

మడిపల్లిలో ఘనంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ

వైభవంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం.. అమ్మవారికి సర్పంచ్ ప్రత్యేక పూజలు



జమ్మికుంట, అక్టోబర్ 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని శివాలయం సమీపంలో దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ సర్పంచ్ మేకమల్ల తిరుమల వెంకటేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అమెరికాలో నివసిస్తున్న ఎన్నారై నేరెళ్ల దామోదర్ గౌడ్ విగ్రహాన్ని విరాళంగా అందించగా, గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రవీణ్‌కుమార్, నాగపురి శ్రీనివాస్, దేవుని లోకేష్, అంబాల వినయ్ తదితరులు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల ప్రారంభంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

ప్రజావాణికి ఆరు దరఖాస్తులు

కోరుట్ల రూరల్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):

కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఆరు దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీ శాఖకు రెండు, ఎస్‌హెచ్‌ఓకు ఒకటి, వ్యవసాయ శాఖకు ఒకటి సంబంధించినవి ఉన్నాయి. ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీవో రాజశేఖర్ కోరారు. దరఖాస్తులపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

సింగరేణి కార్మికుల హక్కుల కోసం గర్జించనున్న గులాబీ దండు

- **ఈ నెల 14న గోదావరిఖనిలో కేటీఆర్ భారీ బహిరంగ సభ**
- **కార్మికులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలి**
- **బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి**



పెద్దపల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)

సింగరేణి కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమం ప్రధాన అజెండాగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 14న గోదావరిఖనిలో నిర్వహించనున్న 'సింగరేణి కార్మిక గర్జన' బహిరంగ సభకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ సభకు కార్మికులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమం, కార్మిక కుటుంబాల ప్రయోజనాలపై గళమెత్తేందుకు ఈ సభ వేదికగా నిలుస్తుందని కౌశిక్ హరి పేర్కొన్నారు. సింగరేణి భవిష్యత్తు, కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. సభ విజయవంతం కోసం నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, కార్మికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. కార్మికుల సమస్యలపై తమ గళాన్ని వినిపించేందుకు సభకు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

ఫామ్‌ల్యాండ్ రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలి

కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలని సబ్ కలెక్టర్‌కు వినతి



నారాయణఖేడ్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో ఫామ్‌ల్యాండ్ రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించి, వాటిపై ఆధారపడి జీవిస్తున్న పేద కుటుంబాలను ఆదుకోవాలని ఫామ్‌ల్యాండ్లలో పనిచేసే కార్మికులు సోమవారం ప్రజావాణిలో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో యజమానులు పనులు నిలిపివేసి తమను ఉద్యోగాల నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు, మొక్కల పెంపకం, వాచ్‌మెన్, డ్రైవర్లు, వంటపనులు తదితర ఉపాధిపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తున్నాయని తెలిపారు. సాంకేతిక లేదా ఇతర అభ్యంతరాలుంటే స్పష్టంగా తెలియజేసి, అర్హత కలిగిన భూముల రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించి తమ కుటుంబాలకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో సాగునీరు అందించాలి

లేకుంటే రైతుల పక్షాన మహా పోరాటం



పెద్దపల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):
పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొన్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక్ హరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బ్రాహ్మణపెల్లి పంప్‌హౌస్‌ను సందర్శించి రైతుల సాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల్లోగా రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. తక్షణమే నీరు అందించకపోతే రైతుల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సతీష్, బండారి ప్రవీణ్, మాజీ కార్పొరేటర్లు కాలువ శ్రీనివాస్, చింతకింది సంపత్, గాలేంకి ప్రసాద్, మల్లేష్, ప్రశాంత్ గౌడ్, తిరుపతి తదితరులు, రైతులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షునిగా చంద్రయ్య



ధర్మారం,అక్టోబర్ 12 (తెలంగాణ వాణి)
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో పద్మశాలి సంఘం భవనంలో ఆ సంఘం నాయకులు ప్రత్యేక సమావేశమైనారు. అనంతరం పద్మశాలి సంఘం నూతన అధ్యక్షునిగా ప్రస్తుతం అధ్యక్షునిగా కొనసాగుతున్న ఐట్ల చంద్రయ్యను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు కోడూరు చంద్రమౌళి, కోశాధికారిగా బత్తుల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా కొక్కుల సతీష్, సహాయ కార్యదర్శులు గా ఐట్ల లక్ష్మీనారాయణ, నరసయ్య, కార్యవర్గ సభ్యులుగా కొక్కుల రామ్ నారాయణ, గౌడ తిరుపతి, బత్తులవైకుంఠం, బత్తుల రాజయ్య, దేవసాని రాజయ్య, కోడూరి కనకయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షునిగా ఎన్నికైన చంద్రయ్య మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో రెండోసారి అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

రాయికోడ్ లో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహణ



రాయికోడ్ :అక్టోబర్ 12(తెలంగాణ వాణి ప్రతినిధి)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రం లోని రైతు వేదికలో సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా రానున్న రబీ సీజన్ కు పంటల ప్రణాళిక పంటల వైవిధ్యీకరణ గురించి అనువైన పంటల ఎంపిక గురించి వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం గురించి శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించడం గురించి పంటల సాగులో సరైన యాజమాన్య పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. అలాగే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, రైతులకు అందుబాటులో ఉన్న సేవలపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వారి సలహాలు మరియు సూచనలను పాటించాలని రైతులకు తెలియజేశారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావ్, దేవాదాయ శాఖ చైర్మన్ సతీష్ , రైకోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేదార్‌నాథ్ పాటిల్, మండల వ్యవసాయ అధికారి సారిక, వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిలేష్,అర్చన శ్రీ,కల్పన మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం



రాయికోడ్:అక్టోబర్ 12(తెలంగాణ వాణి ప్రతినిధి)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని చెర్ల రాయిపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేదార్నాథ్ పాటిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన న్యాలకంటి రేణుక శేఖర్ నూతన ఇందిరమ్మ ఇంటిలో గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేదార్నాథ్ పాటిల్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు ఉండటం వల్ల వారికి భద్రతతో పాటు ఆత్మగౌరవం లభిస్తుందని అన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నూతన గృహప్రవేశం చేసుకున్న న్యాలకంటి రేణుక శేఖర్ కుటుంబానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. తమ సొంతింటి కల నెరవేరడంతో ఆ కుటుంబంలో ఆనందం నెలకొంది. ఈ కార్యక్రమం లో మాజీ డిసిఎంఎస్ చెర్మన్ సిద్దన్న పాటిల్,మాజీ ఎంపిపి బస్వారాజ్ పాటిల్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవుసలి ప్రభాకర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నాయకులు రవి కుమార్ పటేల్,విదర్శన్ రెడ్డి,ఎఎంసి వైస్ చెర్మన్ వినయ్ కుమార్,ఆలయ కమిటి చెర్మన్ సతీష్ కులకర్ణి,నాయకులు విట్టల్, శివకుమార్, సంగమేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

బిజెపి ఆధ్వర్యంలో డిండి ప్రాజెక్టుకు సాగు నీరు తరలించాలని ధర్నా

గుండ్లపల్లి అక్టోబర్ 12(తెలంగాణ వాణి ప్రతినిధి)
భారతీయ జనతా పార్టీ డిండి మండల అధ్యక్షులు సింగారు సైదా ఆధ్వర్యంలో డిండి ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగు చేస్తున్న రైతులకు సాగునీరు అందించి, వారి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ డిండి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, డిండి ప్రాజెక్టు ఆయకట్టు కింద ఉన్న రైతులు సకాలంలో సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులు అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.
డిండి ప్రాజెక్టులోకి నీటిని తరలించి ఆయకట్టు రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలని, పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. పంటలు నష్టపోయిన అర్హులైన రైతులకు ఫసల్ బీమా యోజన ద్వారా బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పరంగా కూడా తగిన సహాయం అందించాలని డిమాండ్ చేశారు.
రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే స్పందించి సాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. డిండి ఆయకట్టు రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని గంగిడి మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు.
కార్యక్రమంలో బిజెపి డిండి మండల ఇంచార్జ్ సీనియర్





నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు కేతావత్ లాలు నాయక్ , ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి,బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏ.టి. కృష్ణ, బిజెపి ఐటీ సెల్ కన్వీనర్ నల్లొండ జిల్లా జల్ద భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి చెల్లమల ప్రవీణ్,బీజేపీ సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, వనం పుష్పలత,బీజేపీ మండల అధ్యక్షులు సింకారు సైదా జిల్లా కార్యవర్గ సభ్యులు మాదవరం నరసింహారావు,కందుకూరు సర్పంచ్ బర్పటి కొండల్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నల్లగంతుల వెంకటయ్య,మండల అధ్యక్షులు సుధాకర్, భరత్, వినోద్, అంజి,మండల ప్రధాన కార్యదర్శి కుంభం రామకృష్ణ, అమృత్, సాయికుమార్, రాఘవేంద్ర, ఎస్సార్ శ్రీనివాస్, ఎలకుర్తి జైపాల్, ప్రసాద్, మల్లేష్, చిరంజీవి, డిండి ఆయకట్టు రైతులు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా పుట్ట మధూకర్..

మృతుల కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించిన మంథని మాజీ ఎమ్మెల్యే.



పెద్దపల్లి, అక్టోబర్, 12(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)
పాలకుర్తి జీడీ నగర్ బీసీ కాలనీకి చెందిన చందుపట్ల లక్ష్మి ఇటీవల మృతి చెందడంతో, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం బసంత్ నగర్‌లోని సుభాష్ నగర్‌కు చెందిన పల్లికొండ వెంకటస్వామి తల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందగా, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆత్మీయంగా పలకరించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో భూమ్లా నాయక్ తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ అతిక్, కిరణ్, ఖాదర్ ఫాసా, వెంకటస్వామి, కామ్లాకర్, తాటిపాముల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



చిగురుమామిడి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఇంద్రారెడ్డి ఇటీవల మృతి చెందగా, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సోమవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇంద్రారెడ్డి కుమారులు ముప్పిడి జయప్రకాష్ రెడ్డి, సత్యప్రకాష్ రెడ్డిలను ఓదార్చి, ఇంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, ముల్కనూర్ గ్రామాభివృద్ధికి సహకరించిన ఇంద్రారెడ్డి మృతి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్టీఐ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన డా. కొర్ర కిషన్ నాయక్

దేవరకొండ, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం--2005ను పకడ్బందీగా అమలు చేయాలని ఆర్టీఐ యాక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డా. కొర్ర కిషన్ నాయక్ కోరారు. ఈ మేరకు సోమవారం దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ తియాన్ మావికి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రజా సమాచార అధికారులు, అప్పీళ్ల అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు ప్రదర్శించాలని కోరారు. రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించి ప్రజలకు సమాచారాన్ని నిర్దిష్ట గడువులో అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి పులిజాల గోవర్ధన్, నాయకులు లవుడి భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు

వినియోగదారుల్లో చైతన్యం కల్పించాలి

డీసీఎస్ఓ వెంకటేష్ పిలుపు



భువనగిరి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
వినియోగదారుల హక్కులు, సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి టి. వెంకటేష్ కోరారు. సోమవారం భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లోని డీసీఐసీ కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు అన్నెబోయిన మట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని తెలిపారు. తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్, జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సంపత్‌కుమార్ వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో పలువురు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల్లో మాదిగ మహిళలను అవమానించిన వారిని అరెస్టు చేయాలి

ఎంఆర్‌పీఎస్ నేత మోత్కుపల్లి నవీన్‌కుమార్ డిమాండ్

రాజాపేట, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం టీ రేపాక గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల సంద ర్భంగా మాదిగ మహిళలను అవమానించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని ఎంఆర్‌పీఎస్ నాయకుడు మోత్కుపల్లి నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాదిగ మహిళలను అవమానించడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

కంకర పోశారు.. బీటీ వేయడం మరిచారు!

ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని రోడ్డు పనులు..

ప్రజలకు తప్పని ఇబ్బందులు



డిండి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి మండలం వావిలికోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డెరగూడెం, బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తండా గ్రామాల ప్రజలకు రోడ్డు కష్టాలు తప్పడం లేదు. బీటీ రోడ్డు నిర్మాణం కోసం కంకర పోసి వదిలేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షాకాలంలో రహదారి గుంతల్లో నీరు నిలిచి, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు, కాంట్రాక్టర్‌కు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని వాపోతున్నారు. దసరా పండుగకు సొంతూళ్లకు వెళ్లాలన్నా ఈ రహదారిపై ప్రయాణించేందుకు ప్రజలు భయపడుతున్నారని తెలిపారు.

ప్రజల గోడు పట్టదా?
ఏళ్లు గడుస్తున్నా రోడ్డు పనులు పూర్తికాకపోవడంపై బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముత్యాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన పనులను సైతం పూర్తి చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

చిన్నారి శివాన్ష్ వైద్యానికి రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు

మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో అందిన వైద్య సహాయం



పెద్దపల్లి, అక్టోబర్, 12(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)
రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన కూర నాగరాజు కుమారుడు శివాన్ష్ న్యూరో సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, వైద్య చికిత్స నిమిత్తం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరైంది. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సంబంధిత ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థికంగా అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకు కూర నాగరాజు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలి



నారాయణఖేడ్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)
భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని సబ్ కలెక్టర్ ఎన్. ఉమాహారతి సూచించారు. సోమవారం నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్‌లో జలసిరి పథకం కింద నిర్మిస్తున్న ఫామ్ పాండ్ పనులను ఆమె పరిశీలించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నవేణి, సర్పంచ్ విజయ్, ఏపీవో మాణిక్ రావు, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఉపాధిహామీ పథకం మెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

GENERAL

పేదరికాన్ని జయించి ఎంబీబీఎస్ సీటు.. ఫ జయించి ఎంబీబీఎస్ సీటు.. ఫీజులకు ఆర్థిక ఇబ్బందులు

దాతల సాయం కోసం నిరుపేద విద్యార్థి ఎదురుచూపు

ధర్మారం, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతమానేపల్లి మండలం బాబాసాగర్‌కు చెందిన గోలం శ్రీనివాస్ పేదరికాన్ని అధిగమించి నీట్ యూజీ పరీక్షలో 505 మార్కులు సాధించి, సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సంపాదించాడు. అయితే కళాశాల, వసతి ఫీజుల కోసం రూ.60 వేలు చెల్లించలేక దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. తల్లిదండ్రులు కూలీ పనులపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ పట్టుదలతో చదివి డాక్టర్ కావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు. తన చదువుకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని దాతలను కోరుతున్నాడు. సహాయం చేయదలచిన వారు: 8317572678 నంబర్‌కు ఫోన్‌పే లేదా గూగుల్‌పే ద్వారా ఆర్థిక సాయం అందించవచ్చు.

సత్తిరెడ్డి మృతి రాంసాగర్ గ్రామానికి తీరని లోటు



కొమురవెల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామానికి చెందిన ఏసిరెడ్డి సత్తిరెడ్డి మృతి గ్రామానికి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ అన్నారు. సోమవారం గ్రామానికి వెళ్లి సత్తిరెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్తిరెడ్డి అందరితో ఆప్యాయంగా మెలుగుతూ, ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచేవారని గుర్తుచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల మరియు గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొని ఏసిరెడ్డి సత్తిరెడ్డి కి నివాళులర్పించారు.

90 శాతం అంగవైకల్యం ఉన్న బాలుడి పింఛన్ నిలిపివేత!

వేలిముద్రలు, ఐరిస్ గుర్తింపు కావడం లేదని పింఛన్ ఆపేస్తారా?

రెండు నెలలుగా ఆర్థిక ఇబ్బందుల్లో బాధిత కుటుంబం

సంగారెడ్డి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)



90 శాతం శాశ్వత అంగవైకల్యంతో బాధపడుతున్న ఓ బాలుడికి రెండు నెలలుగా పింఛన్ అందకపోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. వేలిముద్రలు నమోదు కాకపోవడం, ఐరిస్ గుర్తింపు సాధ్యం కాకపోవడం వంటి సాంకేతిక సమస్యల కారణంగా పింఛన్ నిలిచిపోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం తడ్కల్ గ్రామానికి చెందిన నీలాపురే వీరేశం సెరిబ్రల్ పాల్సీతో పాటు రెండు కాళ్ల వైకల్యంతో బాధపడుతున్నాడు. వైద్య బోర్డు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం ప్రకారం అతడికి 90 శాతం శాశ్వత అంగవైకల్యం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో జీవనాధారమైన పింఛన్ నిలిచిపోవడంతో కుటుంబం ఆందోళన చెందుతోంది. గుర్తింపు ప్రక్రియలో సాంకేతిక సమస్యలు ఎదురైతే ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని బాధిత కుటుంబం పేర్కొంటోంది. పింఛన్ ఎందుకు నిలిచిపోయిందో అధికారులు స్పష్టం చేయడంతో పాటు, సమస్యను తక్షణమే పరిష్కరించి పింఛన్ పునరుద్ధరించాలని కోరుతోంది. నిబంధనల ప్రకారం పెండింగ్‌లో ఉన్న బకాయిలను కూడా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది.

బాధితులకు సత్వర న్యాయం అందించాలి

గ్రీవెన్స్ డేలో 14 మంది నుంచి ఫిర్యాదుల స్వీకరణ



జగిత్యాల: అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే గ్రీవెన్స్ డే ప్రధాన ఉద్దేశమని ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, వారి వినతులను స్వీకరించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వేగంగా స్పందించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

అధికారులకు కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశం



జగిత్యాల, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జగిత్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా బాధ్యతాయుతంగా పరిష్కరించాలని, తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 49 ఫిర్యాదులు, వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో కె. వై. ప్రసాద్, ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహారావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.

మాజీ ఎమ్మెల్యే కొడితల సతీష్ కుమార్.


హుస్నాబాద్ అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ఆర్ సి)



హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో ఉన్న డీఈ కార్యాలయం, సబ్‌స్టేషన్ ఎదుట నిర్వహించిన ధర్నా, రాస్తారోకో కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వ్యవసాయానికినాణ్యమైన విద్యుత్ అందించామని తెలిపారు.రైతులకు ఉచిత విద్యుత్, సాగునీరు, రైతుబంధు వంటి పథకాల తో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాటి అమలులో నిర్లక్ష్యం వహిస్తూ రైతులను ఇబ్బందులకుగురిచేస్తోందని విమర్శించారు.ప్రజా పాలన పేరుతో గొప్పలు చెప్పుకోవడం కాదు.. రైతులకు అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా అందించి వారిసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, విద్యుత్ సరఫరాలో అంతరాయాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తక్షణచర్యలుతీసుకోవాలని కోరారు. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, రైతులకు న్యాయం జరిగే వరకు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని విద్యుత్ సమస్యలపై నిరసన వ్యక్తం చేశారు.

భక్తి భావంతో భవానీ నవరాత్రి ఉత్సవాలు

పెద్ద శంకరంపేట మండలవ్యాప్తంగా ప్రత్యేక పూజలు.. బతుకమ్మ సంబరాలకు సిద్ధం



పెద్ద శంకరంపేట, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):



పెద్ద శంకరంపేట మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అమ్మవారి నామస్మరణ, వేద మంత్రోచ్చారణలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మండల కేంద్రంతో పాటు కోలపల్లి, వీరోజిపల్లి, ఉత్తులూర్, చీలపల్లి, కట్టెల వెంకటాపురం, బద్దారం, కమలాపురం, రామోజీపల్లి, జూకల్, ముసాపేట తదితర గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

వివిధ రూపాల్లో అమ్మవారి అలంకరణ

నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి కుంకుమార్చనలు, అభిషేకాలు, హోమాలు నిర్వహిస్తున్నారు. తొలి రోజు బాలాత్రిపురసుందరి దేవి అలంకరణలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వీరోజిపల్లిలో రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షుడు గుడి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైదిక ఆచారాల ప్రకారం పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు.

బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు

మరోవైపు బతుకమ్మ, దసరా వేడుకలకు గ్రామస్థులు సిద్ధమవుతున్నారు. మహిళలు, యువతులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారు చేస్తుండగా, యువకులు ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది.

భక్తి, ఐక్యతకు ప్రతీకగా ఉత్సవాలు

నిత్య పూజలు, భజనలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలతో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. గ్రామాల్లో శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని భక్తులు అమ్మవారిని ప్రార్థిస్తున్నారు. విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు, ఊరేగింపులు నిర్వహించేందుకు గ్రామ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి.

పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

జీవో నంబర్ 6 ప్రకారం రూ.18,500 వేతనం అమలు చేయాలి: సీఐటీయూ



నిర్మల్ టౌన్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):

గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ.. జీవో నంబర్ 6 ప్రకారం నెలకు రూ.18,500 వేతనం అమలు చేయాలని, వేతనాలను రూ.30 వేలకు పెంచడంతో పాటు రెండో పీఆర్సీని అమలు చేయాలని కోరారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగ భద్రతతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు పరిహారం, అర్హులైన వారసులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. పదవీ విరమణ పొందే కార్మికులకు రూ.2 లక్షల రిటైర్మెంట్ ప్రయోజనం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో నిర్మల్ రూరల్ అధ్యక్షుడు సాయన్న, కార్యదర్శి నరసయ్య, ఉపాధ్యక్షురాలు రాజమణి, కోశాధికారి ముత్యం, సారంగాపూర్ మండల నాయకులు లింగన్న, ఆడేలి, సాయన్న, సురేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గణిత ఉపాధ్యాయురాలు కీర్తి చంద్రికకు టీచర్ ఎక్సలెన్స్ అవార్డు--2026

హైదరాబాద్‌లో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పురస్కారం ప్రదానం

పటాన్ చెరు, అక్టోబర్ 12, (తెలంగాణ వాణి):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలి గా పనిచేస్తున్న మఠం కీర్తి చంద్రిక కు టీచర్ ఎక్సలెన్స్ అవార్డు--2026 లభించింది. హైదరాబాద్ లో అక్టోబర్ 11న శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ ఆధ్వర్యం లో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం చేతుల మీదుగా ఆమెకు ఈ పురస్కారాన్ని అందజేశారు. విద్యా రంగంలో ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేసే ఉపాధ్యాయులను ప్రోత్సహించాల నే ఉద్దేశంతో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ గత ఎనిమిదేళ్లుగా ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారాలను అందజేస్తోంది. విద్యార్థుల విజయానికి కృషి చేయడం, వినూత్న బోధనా పద్ధతులను అనుసరించడం, విద్యా సంస్కరణల పట్ల నిబద్ధతతో వ్యవహరించడం వంటి అంశాలను గుర్తిస్తూ కీర్తి చంద్రిక కు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ అవార్డు ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆమెకున్న అంకిత భావానికి గుర్తింపుగా నిలుస్తుందని విద్యాభిమానులు పేర్కొన్నారు. ఈ పురస్కారం భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడానికి ప్రేరణనిస్తుందని భావిస్తున్నారు.

మురికినీటితో కాలుష్య కాసారంగా అన్నరాయుని చెరువు

చెరువును కాపాడాలని హైడ్రా కమిషనర్‌కు ఎమ్మెల్యే మల్లారెడ్డి లేఖ



నాగారం, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):

ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న మురికినీటితో నాగారంలోని చారిత్రాత్మక అన్నరాయుని చెరువు కాలుష్యమయంగా మారిందని, దానిని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి హైడ్రా కమిషనర్‌కు లేఖ రాశారు. చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్క, పూడికను తొలగించి, మురికినీటిని మళ్లించేందుకు ప్రత్యేక ఫీడర్ కెనాల్ నిర్మించాలని కోరారు. చెరువు పరిసరాలను సుందరీకరించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. మాజీ కౌన్సిలర్ కొమిరెల్లి అనితా సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరించారు. అనంతరం మున్సిపల్, హైడ్రా కమిషనర్లకు వినతిపత్రాలు అందజేసి చెరువు పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమిరెల్లి సుధాకర్ రెడ్డి, కమ్మంపాటి యాకయ్య, పంజాల నర్సింహా గౌడ్, పంగ చంద్రయ్య, అబ్బోజు రాం సుధాకర్, విశాల్ పెద్ద సంఖ్యలో స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్‌తో వైద్య భరోసా



రామకృష్ణాపూర్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వైద్య చికిత్సలకు అండగా నిలుస్తోందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వొద్నాల శ్రీనివాస్ అన్నారు. రామకృష్ణాపూర్ కాంగ్రెస్ కార్యాలయంలో 13 మంది లబ్ధిదారులకు రూ.5,52లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



రాజాపేట రైతు వేదికలో ఎల్ఎన్ఓపై అవగాహన

రాజాపేట, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)

ఎల్ఎన్ఓ ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీరు, సాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల అధికారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ నేపథ్యంలో రాజాపేట రైతు వేదికలోనూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కూతల నాగవేణి, తహసీల్దార్ రవికుమార్, పీఏసీఎస్ చైర్మన్ నమిలె మహేందర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ భరోసా



జమ్మికుంట, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో దోహదపడుతున్నాయని కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని కేవీకేలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో కలిసి జమ్మికుంట పట్టణం, మండలం, ఇల్లందకుంట మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. పేద కుటుంబాలపై వివాహ ఖర్చుల భారం తగ్గించేందుకు ఈ పథకాలు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

తొమ్మిదో తరగతి చదువుతోనే.. ట్రాక్టర్ లెక్కలకు డిజిటల్ బాట!

ట్రాక్టర్ ఖాతా యాప్ రూపొందించిన రాజు బేతి



రాయికల్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన రాజు బేతి, తొమ్మిదో తరగతి వరకు చదివినా పట్టుదలతో సాంకేతికతను నేర్చుకొని ట్రాక్టర్ యజమానుల కోసం 'ట్రాక్టర్ ఖాతా' మొబైల్ యాప్‌ను రూపొందించారు. రైతులకు చేసిన పనులు, గంటలు, ఎకరాలు, ట్రిప్పులు, చెల్లింపులు, బాకీలు, డీజిల్ ఖర్చుల వివరాలను ఈ యాప్‌లో నమోదు చేసుకోవచ్చు. క్లౌడ్ సదుపాయం ద్వారా మొబైల్ మారినా పాత లెక్కలను తిరిగి పొందవచ్చు. ఇంటర్నెట్ లేకున్నా వివరాలు నమోదు చేసి, ఆ తర్వాత సింక్ చేసుకునే వీలుంది. రైతువారీ లెక్కలను గ్రాణఖీ రూపంలో పొందవచ్చు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో సులభంగా ఉపయోగించుకునేలా యాప్‌ను రూపొందించారు. ట్రాక్టర్ యజమానులు తమ లెక్కలను సురక్షితంగా మొబైల్‌లో నిర్వహించుకోవాలన్నదే తన లక్ష్యమని రాజు బేతి తెలిపారు. ఆయన కృషిని స్థానికులు అభినందిస్తున్నారు.

దసరాకు ఊరెళ్తున్నారా.. ఇంటి భద్రతపై అప్రమత్తంగా ఉండండి.!

ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల: అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)

దసరా పండుగ సందర్భంగా స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తమ ఇళ్ల భద్రత విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఇంటికి తాళం వేసినప్పుడు తాళం బయటకు కనిపించకుండా జాగ్రత్త పడాలని, ఇంట్లో విలువైన వస్తువులు, నగదు ఉంచకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇంటి పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,పొరుగువారికి తమ ప్రయాణ వివరాలు తెలియజేసి ఇంటిపై నిఘా ఉంచేలా చూడాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు పోలీసులకు సహకరిస్తే దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టవచ్చని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

రెండు చెరువులను వెంటనే శుభ్రం చేయాలి

- గుర్రపుడెక్కతో దోమల బెడద..
- రెండు రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశం



నాగారం, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):
నాగారం డివిజన్‌లోని అన్నారాయణ చెరువు, దాయరకుంట చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను పూర్తిస్థాయిలో తొలగించి శుభ్రం చేయాలని కాంగ్రెస్ నాయకులు ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డికి వినతిపత్రం అందజేశారు.చెరువుల్లో గుర్రపుడెక్క మళ్లీ మళ్లీ పెరుగుతుండటంతో దోమల బెడద అధికమై పరిసర కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాగారం డివిజన్ మాజీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస రెడ్డి, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. స్పందించిన డిప్యూటీ కమిషనర్ సంబంధిత కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి, రెండు రోజుల్లో చెరువులను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుమిత్ర సురేష్, మాజీ వార్డు సభ్యుడు సత్యం సాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణపురం కొండల్ రెడ్డి, షేక్ గౌస్‌తోపాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు

గోదావరి పుష్కరాల పనులు వేగవంతం చేయాలి

అధికారులకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశం

నిజామాబాద్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):



గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేసి, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. సోమవారం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కొత్త పుష్కర ఘాట్ల నిర్మాణం, పాత ఘాట్ల మరమ్మతులు, రహదారులు, తాగునీటి సదుపాయాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన భూసేకరణ, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కందకుర్తి, యంచ తదితర గోదావరి పరీవాహక ప్రాంతాల్లో పుష్కర పనులను వేగంగా పూర్తి చేసి, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల పనులు వేగవంతం చేయాలి

అధికారులకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశం



నిర్మల్ టౌన్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):
గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేసి, నిర్దిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. సోమవారం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కొత్త పుష్కర ఘాట్ల నిర్మాణం, పాత ఘాట్ల మరమ్మతులు, రహదారులు, తాగునీటి సదుపాయాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన భూసేకరణ, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, బాసరతో పాటు జిల్లాలో పుష్కరాలు నిర్వహించే ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. బాసరలో పనులను ప్రతి వారం స్వయంగా పర్యవేక్షిస్తున్నామని, భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. ఈ వీసీలో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, నీటిపారుదల, ఆర్ అండ్ బి శాఖల ఈఈ లు అనిల్, సుభాష్, ఉద్యానవన పంటల అధికారి రమణ, డిఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడిగా పోశెట్టిలి



లిఎల్లారెడ్డి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):లి
పద్మశాలి సంఘం ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడిగా దేవసాని పోశెట్టి ప్రమాణ స్వీకారం చేశారు. కామారెడ్డి జిల్లా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నూతన బాధ్యులు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పర్స కాశిరామ్, మహేశ్వం రవి, జిల్లా కార్యదర్శిగా గంజి లక్ష్మీనారాయణ, జిల్లా డైరెక్టర్‌గా కొంక ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, మండల అధ్యక్షుడు పద్మ పండరి తదితరులు పాల్గొన్నారు.

బాసర రైల్వే స్టేషన్‌లో గూడ్స్ రేక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

రైల్వే జీఎంకు ఎమ్మెల్యే పవార్ రామారావు పాటిల్ విజ్ఞప్తి

నిర్మల్--బాసర, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
నిర్మల్ జిల్లా బాసర రైల్వే స్టేషన్‌లో గూడ్స్ రేక్ పాయింట్ ఏర్పాటు చేయాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పాటిల్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవను కోరారు. సోమవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. గూడ్స్ రేక్ పాయింట్ ఏర్పాటు చేస్తే రైతులు, వ్యాపారులకు సరుకు రవాణా సులభమవడంతో పాటు ఖర్చులు తగ్గుతాయని ఎమ్మెల్యే వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రైల్వే జీఎం, సంబంధిత అధికారుల నివేదిక ఆధారంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఎల్‌నినో నేపథ్యంలో రైతులకు అవగాహన

ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):



ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో రైతులకు ముందస్తుగా అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. యాసంగిలో వరికి ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము వంటి పప్పుదినుసులు, నూనెగింజలు, తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని రైతులకు సూచిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు దిశగా కూడా రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, విద్యుత్, నీటిపారుదల శాఖల సమన్వయంతో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతు నవీన్ మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో వరికి బదులుగా పప్పుదినుసులు సాగు చేసి లాభాలు పొందిన అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి: మంత్రి తుమ్మల



ఆదిలాబాద్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
ఎల్‌నినో ప్రభావంతో మారుతున్న వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు అధైర్యపడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.సోమవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులకు సూచనలు చేశారు. ఆదిలాబాద్ గ్రామీణ మండలం యాపల్‌గూడ రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అధికారులు, రైతులు పాల్గొన్నారు. జలాశయాలు, చెరువుల్లో నీటి మట్టాలు తగ్గే అవకాశాలున్నందున నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, పంచాయతీ అధికారి రమేష్, మండల అగ్రికల్చర్ అధికారి నాగేష్ రెడ్డి, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

సీఐ వీరయ్య సూచన



ఎల్లారెడ్డి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ సర్కిల్ కార్యాలయంలో దుర్గామాత ఉత్సవాల నిర్వహణపై శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వీరయ్య మాట్లాడుతూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిర్వాహకులు, గ్రామ పెద్దలు పోలీసులకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎస్సై పుష్పరాజ్, విగ్రహాల నిర్వాహకులు, గ్రామ పూజారులు, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వానల్‌పాడ్‌లో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

మహారాష్ట్ర నుంచి తరలివస్తున్న భక్తులు





నిర్మల్--వానల్‌పాడ్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
నిర్మల్ జిల్లా భైంసా మండలం వానల్‌పాడ్‌లోని శ్రీ సింహసహిత విజయదుర్గామాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 11 నుంచి 20 వరకు నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ప్రతిరోజూ ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, చండీహోమం, సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు.అమ్మవారి దర్శనం కోసం నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. భక్తులకు అన్నదానం, తాగునీరు, పార్కింగ్ వంటి సౌకర్యాలు కల్పించినట్లు సర్పంచ్ నాగలక్ష్మి వినోద్, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



కార్మికుల సమస్యల పరిష్కారమే ఐఎన్‌టీయూసీ లక్ష్యం

మందమర్రి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):
కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ విఫలమైందని ఐఎన్‌టీయూసీ నాయకులు కాంపెల్లి సమ్మయ్య, రాంశెట్టి నరేందర్ విమర్శించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ, ఈ నెల 15లోపు సింగరేణి లాభాల వాటా ప్రకటించే అవకాశం ఉందని తెలిపారు. కార్మికుల సొంతింటి కల, మారుపేర్ల పునరుద్ధరణ, డిస్మిస్ కార్మికుల పునర్నియామకం అంశాలపై మంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. సమావేశంలో దేవి భూమయ్య, పేరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఆరుతడి పంటలు సాగు చేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన



నిర్మల్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో, స్వల్పకాలంలో పండే ఆరుతడి పంటలు సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. సోమవారం రైతు వేదికల ద్వారా నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, రైతులతో మాట్లాడారు. వరి సాగును తగ్గించి వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి నూనె గింజలు, పెసలు, మినుములు, శనగలు, కందులు సాగు చేయాలని సూచించారు. అవసరమైన విత్తనాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రైతులు అధికారుల సూచనలు పాటించి పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. నిర్మల్ జిల్లా న్యూ పోచంపాడ్ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ భవేశ్ మిశ్రా, వ్యవసాయ, ఉద్యానవన, విద్యుత్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశం



నిర్మల్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నీటి పొదుపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

-రబీలో వరి సాగుకు దూరంగా ఉండాలి: భట్టి విక్రమార్క

మంచిర్యాల,అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):
ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో లోటు వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రబీ సీజన్‌లో వరి సాగుకు బదులుగా తక్కువ నీరు అవసరమయ్యే ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్, కూరగాయలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఇంకుడు గుంతలు, నీటి కుంటల నిర్మాణంతో భూగర్భ జలాలను పెంపొందించాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.హాజీపూర్ మండలం గుడిపేట రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొని మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతులను అప్రమత్తం చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఓటు హక్కులపై ఢిల్లీలో నిరసన



మంచిర్యాల,అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):
ప్రజాస్వామ్య పరిరక్షణ, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలనే డిమాండ్‌తో ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. తెలంగాణకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఓటర్ల హక్కుల పరిరక్షణకు మద్దతు తెలిపారు.ఓటర్ల జాబితాలో పారదర్శకత పాటించాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. ముఖ్యంగా యువత ఓటర్లుగా నమోదు చేసుకోవడంలో ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజాస్వామ్యబద్ధంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

గ్రంథాలయంలో మెరుగైన సదుపాయాలు కల్పించాలి

అధికారులకు అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య సూచన



మంచిర్యాల, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):
విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు గ్రంథాలయంలో మెరుగైన సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. మరుగుదొడ్లకు నీటి వసతి కల్పించాలని, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అభ్యర్థులు ప్రణాళికాబద్ధంగా చదివి లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు



మంచిర్యాల, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):
పట్టణంలోని తిరుపతి ఆసుపత్రిలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఎన్‌ఈహెచ్‌ఎస్ పథకం ద్వారా అందుతున్న వైద్య సేవలను టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ పరిశీలించారు. పథకం ద్వారా అందుతున్న వైద్య సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి బొడ్డు శ్రావణ్‌కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, రాగి శ్రీనివాస్, శ్రీపతి బాపురావు తదితరులు పాల్గొన్నారు. పరిశీలనకు వచ్చిన కేంద్ర సంఘం అధ్యక్షుడికి జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

మంగళవారం
13.10. 2026
telanganavanidaily
7

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)
ప్రజావాణి ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, ఉపాధి హామీ, భూభారతి తదితర అంశాలపై కలెక్టరేట్ స్థాయిలో 42, మండల స్థాయిలో 47 ఫిర్యాదులు అందాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

టి.యు.డబ్ల్యూ.జే. హెచ్-143 నూతన సభ్యత్వ నమోదు



చిలుకూరు, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి):
చిలుకూరు మండలంలో నూతనంగా ఏర్పాటైన ప్రెస్‌క్లబ్ కార్యవర్గానికి టి.యు.డబ్ల్యూ.జే. హెచ్-143 ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని, ఏ సమస్య వచ్చినా యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు. జర్నలిస్టులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ పేదలకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్న గౌడ్, నియోజకవర్గ నాయకులు, నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నీలాస్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం



మొగుళ్లపల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
మొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీలాస్ ట్రస్టు వ్యవస్థాపకుడు నీల రాజు, క్రీడా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, చిట్యాల సీఐ వై. సతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడలు యువతలోని ప్రతిభను వెలికితీస్తాయని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని సూచించారు. క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో. మొగుళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, మొగుళ్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు, వార్డ్ మెంబెర్స్ అర్షం మహేష్, బండారి కుమార్, గుడిమల్ల జయసుధ రమేష్, క్రీడా కమిటీ అధ్యక్షులు దండు లడ్డు, క్రీడాకారులు పాల్గొన్నారు

EV స్కూటీ సెంటర్ ను ప్రారంభించిన దైద



నకిరేకల్ : అక్టోబర్ 12 (తెలంగాణ వాణి)
నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ రోడ్ సుధా బ్యాంకు దగ్గర రామ్ రెడ్డి జుఎ స్కూటీ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆహ్వాన మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం సమీపంలో త్రిబుల్ ఆర్ రెస్టారెంట్ ప్రారంభం

సాధారణ ధరల్లో నాణ్యమైన ఆహార పదార్థాలు అందిస్తాం

చౌటుప్పల్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):



వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రుచికరమైన శాకాహార, మాంసాహార వంటకాలను అందించడమే లక్ష్యంగా త్రిబుల్ ఆర్ రెస్టారెంట్ అండ్ హోటల్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు గోపి మహేష్, కిరణ్, బండిగారి రాజలింగం తెలిపారు. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం సమీపంలో హైదరాబాద్ వైపు వెళ్లే రహదారిపై ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్‌ను సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త రిక్కల గోపాల్ రెడ్డి ప్రారంభించారు.

సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన వంట మాస్టర్లతో నాణ్యమైన ఆహారాన్ని అందించనున్నట్లు తెలిపారు. కుటుంబ సమేతంగా భోజనం చేసేందుకు విశాలమైన డైనింగ్ హాళ్లు, వాహనాల పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. స్టార్ హోటల్ తరహా వాతావరణంలో సాధారణ ధరలకే టిఫిన్లు, భోజనాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీపై చర్యలు తీసుకోవాలి

బీజేపీ మహిళా మోర్చా డిమాండ్
వనపర్తి : అక్టోబర్ 12, (తెలంగాణ వాణి ప్రతినిధి)
భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమంలో పాల్గొంటూ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో 11 విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మణిపూర్ కాంగ్రెస్ ఎంపీ అంగోమ్చా బీమోల్ అకోఇజంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ మహిళా మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షురాలు జి. కవిత యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెంటం పల్లి పురుషోత్తం రెడ్డి, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థినులపై వేధింపుల ఆరోపణలు తీవ్రంగా పరిగణించాలని, ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ అంశంపై స్పందించాలని ప్రశ్నించారు.ఢిల్లీలో మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు రూప్ కుమారి చౌదరి, దగ్గుబాటి పురంధేశ్వరి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన నేపథ్యంలో, వనపర్తిలోనూ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు కవిత యాదవ్ తెలిపారు. మహిళల గౌరవం, భద్రత విషయంలో ఎలాంటి వివక్ష లేకుండా చర్యలు తీసుకోవాలని



ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెంటం పల్లి పురుషోత్తం రెడ్డి, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, బాసెట్టి శ్రీనివాసులు వాణిజ్య సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , జిల్లా ప్రధాన కార్యదర్శులు వారణాసి కల్పన, పెద్దిరాజు, శ్వేతా యాదవ్, సీనియర్ నాయకురాలు సుమిత్రమ్మ, సరోజ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్,బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తిని మధుసూదన్ జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ గోపీనాథ్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గంధం ప్రవీణ్, కౌన్సిలర్ విజయ్, మహిళా నాయకురాళ్లు సత్యమ్మ, మహేశ్వరి, పుష్ప భారతి, కౌన్సిలర్ అభ్యర్థి తిరుపతయ్య, బాలపిరు, రాయన్న, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

గాయపడిన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ డిమాండ్



నర్సంపేట, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి)
దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గుండెబోయిన ప్రభాకర్ గౌడ్ తాటి చెట్టు నుంచి ప్రమాదవశాత్తు పడి గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం ఆయనను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రభాకర్ గౌడ్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25 వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ నాయకులు పాల్గొన్నారు.

రోడ్లపై పశువులను వదిలితే రూ.5 వేల జరిమానా

నర్సంపేట మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక

నర్సంపేట, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):



నర్సంపేట పట్టణంలో పశువులను రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో స్వేచ్ఛగా వదలరాదని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు. ఇటీవల ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లోకి ఎద్దు ప్రవేశించి ప్రజలపైకి రావడంతో ఇద్దరు గాయపడిన ఘటనను దృష్టిలో ఉంచుకొని ఈ సూచనలు జారీ చేశారు. పశువులను రోడ్లపై వదిలే యజమానులకు రూ.5 వేల జరిమానా విధించడంతో పాటు, వాటిని గోశాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా పశువుల యజమానులు మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు.

రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

చౌటుప్పల్, అక్టోబర్ 12(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)
చౌటుప్పల్ లోని మున్సిపాలి పరిధిలో ఉన్న శ్రీ అక్షర ఐఏఎస్ స్టడీ సర్కిల్ లో రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులైన, యుపిఎస్ సి , ఐఏఎస్ /ఐ పి ఎస్ / ఐఎఫ్ఎస్/ ఎస్ఎస్సి ఆర్ఆర్బీ, బ్యాంకు పీఓ ఎస్ / కానిస్టేబుల్స్, గ్రూప్స్ -1/2/3 మొదలగు పోటీ పరీక్షలకు రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తో పాటు ఉచిత మెటీరియల్ అందజేస్తా మన్నారు. వందరోజుల కోచింగ్ అనంతరం ఉచిత మెగా గ్రాండ్ టెస్ట్ కూడా నిర్వహించబడుతుందన్నారు. మొదటి బహుమతిగా 10016/, రెండో బహుమతిగా 5016 ఇవ్వబడుతుంది. ఆసక్తిగా ఉన్న విద్యార్థినీ,విద్యార్థులు 9133016336, 7569253981 నెంబర్లు కు సంప్రదించగలరని ఒక ప్రకటనలో కోరారు.

కలం కవాతు రచయిత కట్టెల లింగస్వామికి సన్మానం



చౌటుప్పల్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):
చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలం కవాతు పుస్తక రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు కట్టెల లింగస్వామిని ఘనంగా సన్మానించారు. తన రచనల ద్వారా సామాజిక సమస్యలను ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్న లింగస్వామి మరిన్ని గొప్ప రచనలు చేయాలని బార్ అసోసియేషన్ సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరు పరమేష్, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, న్యాయవాదులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

డీపీఆర్వో కార్యాలయంలో కనిపించని మహనీయుల చిత్రపటాలు!

ప్రభుత్వ కార్యాలయంలోనే విస్మరణపై విమర్శలు



వనపర్తి, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
ప్రభుత్వ కార్యక్రమాలు, సమాచారాన్ని ప్రజలకు చేరవేసే కీలకమైన సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలోనే మహనీయుల చిత్రపటాలు కనిపించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వనపర్తి జిల్లా డీపీఆర్వో కార్యాలయ గోడలపై జాతీయ నాయకులు, సామాజిక సంస్కర్తల ఫొటోలు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.దేశ స్వాతంత్ర్యం, సామాజిక మార్పు కోసం జీవితాలను అంకితం చేసిన మహనీయులను ప్రభుత్వ కార్యాలయాల్లో గౌరవించుకోవడం కనీస బాధ్యత అని పలువురు అభిప్రాయపడుతున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు సైతం మహనీయుల చిత్రపటాలు లేకపోవడాన్ని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయంలో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల చిత్రపటాలను ఏర్పాటు చేయాలని స్థానికులు, మేధావులు కోరుతున్నారు.

ఉద్యమకారుల కుటుంబాలకు అండగా ఉంటా: నాగూర్ల వెంకటేశ్వర్లు



తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో,(అక్టోబర్ 12)



: తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు అండగా ఉంటానని రైతు రుణవిమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు (వెంకన్న) అన్నారు. ఆత్మకూరు మండలం హౌస్ బుజుర్గ్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు నీలం కుమార్ రమేష్ తండ్రి నీలం సారయ్య ఇటీవల మృతి చెందగా, ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం ఆర్థిక సాయం అందించి, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు.అదేవిధంగా పరకాలకు చెందిన రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ యజమాని తల్లి గాందే జగతిలక్ష్మి ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమాల్లో ఉద్యమకారుల ఫోరం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూట్‌లో బస్సు సౌకర్యం కల్పించాలి



వనపర్తి : అక్టోబర్ 12, (తెలంగాణ వాణి ప్రతినిధి)
ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు విద్యార్థులు వివిధ పనుల నిమిత్తం పెబ్బేరు నుండి వనపర్తికి వెళ్తుంటారు. అయితే రాత్రి సమయం 8 :30 గంటల తర్వాత ఆ రూట్‌లో ఎలాంటి ప్రభుత్వ బస్సు సౌకర్యం లేదు.దీనివల్ల రాత్రి వేళల్లో ఇంటికి తిరిగి వచ్చే మహిళలు, వృద్ధులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఎక్కువ డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది. అలాగే భద్రతా పరమైన ఇబ్బందులు కూడా ఎదురవు తున్నాయి.కావున దయచేసి మా పరిస్థితిని వనపర్తి డిఎం గమనించి రాత్రి సమయంలో 9 నుండి 10 గంటల మధ్య వనపర్తి నుండి పెబ్బేరు కి కనీసం ఒకటి లేదా రెండు బస్సు సర్వీసులను (నైట్ సర్వీస్) నడపాల్సిందిగా పెబ్బేరు ప్రజలు కోరుతున్నారు.

ఈవీఎం గోదాంలో భద్రతా ఏర్పాట్లపై తనిఖీ



నిర్మల్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
నిర్మల్ కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సోమవారం నెలవారీ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. రికార్డులు, రిజిస్టర్లు, సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక వ్యవస్థలను తనిఖీ చేశారు. గోదాం వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్, డీపీఆర్వో విష్ణువర్ధన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి



నిర్మల్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, చట్టప్రకారం పరిష్కారం చూపాలని ఆదేశించారు. బాధితులకు సకాలంలో న్యాయం అందించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశం



ఆదిలాబాద్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
ఆదిలాబాద్ పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్ 29 మంది నుంచి వినతులు స్వీకరించారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల సమస్యలు, కేసుల పురోగతి, భూ వివాదాలు, గొడవలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, బాధితులతో గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీసులపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా పనిచేయాలని సూచించారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



ఆదిలాబాద్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
తాంసి మండల కేంద్రంతో పాటు బండల్ నాగపూర్ గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 89 ఫిర్యాదులు



నిజామాబాద్, అక్టోబర్ 12 (తెలంగాణ వాణి ప్రతినిధి):
నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 89 ఫిర్యాదులు అందాయి. కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా పరిశీలించి, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

రొటీన్ సినిమాలకు చెక్ పెట్టి కొత్త ప్రయోగాలు చేస్తున్న కిరణ్ అబ్బవరం!



యువ నటుడిగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కిరణ్ అబ్బవరం ఇప్పుడు జోరు పెంచారు. వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన, తాజాగా తన అప్‌కమింగ్ ప్రాజెక్టులకు సంబంధించి ఎన్నో ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. ఒకవైపు కమర్షియల్ హంగులతో పాటు, మరోవైపు సరికొత్త జోనర్లలో నటిస్తూ తన కెరీర్‌ను పరుగులు పెట్టిస్తున్నారు. గతంలో వచ్చిన 'మీటర్' సినిమా ఫ్లాప్ కావడం తనకెంతో నేర్పించిందని, రొటీన్ కథలను ప్రేక్షకులు ఆదరించరనే సత్యాన్ని ఆ సినిమా ద్వారా గ్రహించానని కిరణ్ ఓపెన్‌గా చెప్పారు. ఇకపై ప్రతి విషయంలోనూ ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'రియాలిటీ' మధ్యతరగతి యువకులు పెళ్లి విషయంలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, తక్కువ బడ్జెట్‌లో వివాహం చేసుకోవాలనుకునే కుర్రాడి కష్టాల ఆధారంగా ఈ సినిమా వినోదాత్మకంగా రానుంది. డిసెంబర్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కేవలం సినిమాలకే పరిమితం కాకుండా డిజిటల్ వరల్డ్‌లోకి కూడా అడుగుపెడుతున్నారు కిరణ్. 'డియర్ కామ్రేడ్' ఫేమ్ భరత్ కమ్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'గువ్వల చెరువు ఘాట్' అనే వెబ్ సిరీస్‌తో ఆయన ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నారు. 1980ల నాటి రాజకీయ నేపథ్యంతో ఎనిమిది ఎపిసోడ్లుగా రూపొందుతున్న ఈ సిరీస్‌లో ఆయన జర్నలిస్ట్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక భారీ చిత్రాల విషయానికొస్తే.. 'కాంతార: చాప్టర్-1'కి పని చేసిన శ్రీకాంత్ పుప్పాల డైరెక్షన్‌లో 'ఇంద్రపుత్ర' సినిమా చేస్తున్నారు. ఇది పీరియాడిక్ డ్రామా కాదని, కేవలం తొలి 15 నిమిషాలు మాత్రమే మైథలాజికల్ టచ్ ఉండే నేటి తరపు కథ అని ఆయన క్లారిటీ ఇచ్చేశారు. అలాగే తనే స్వయంగా నిర్మాతగా వ్యవహరిస్తున్న 'హతః' అనే హారర్ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకులను సీట్ల అంచున కూర్చోబెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మొత్తానికి వైవిధ్యమైన కథలతో కిరణ్ అబ్బవరం చేస్తున్న ఈ కొత్త ప్రయోగాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

కామ్రేడ్ కల్యాణ్ మూవీ.. రెండో రోజు ఊహించని కలెక్షన్స్..!



శ్రీ విష్ణు హీరోగా వచ్చిన లేటెస్ట్ మూవీ కామ్రేడ్ కల్యాణ్. ఈ చిత్రంలో మహిమ నంబియార్ హీరోయిన్ నటించింది. ఈ సినిమాకు జానకీరామ్ దర్శకత్వంలో తెరకెక్కించారు. ప్రస్తుతం ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. మొదటి రోజు పాజిటివ్ టాక్ రాకపోయినప్పటికీ.. వసూళ్లపరంగా రాణించింది. మొదటిరోజు రూ.4.5 కోట్ల గ్రాస్ కలెక్షన్ వచ్చినట్లు వెల్లడించారు. అయితే రెండో రోజు ఈ చిత్రం వసూళ్లపరంగా దూసుకెళ్లింది. ఫస్ట్ డే కేవలం రూ.4.5 కోట్లు మాత్రమే రాబట్టిన ఈ మూవీ.. రెండో రోజు ఊహించని కలెక్షన్స్ సాధించింది. శనివారం ఒక్కరోజే రూ.8 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. రెండో రోజుల్లో కలిపి ప్రపంచవ్యాప్తంగా రూ.12 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ప్రత్యేక పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్.

కామ్రేడ్ కల్యాణ్ కథేంటంటే..

'కామ్రేడ్ కళ్యాణ్' విషయానికొస్తే 90వ దశకంలోని ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతం. ఓ మాదిరిగా చదువుకున్న తాడికొండ కళ్యాణ్ (శ్రీవిష్ణు).. ఊరిలో ఓ థియేటర్‌ని లీజుకు తీసుకుని నడిపిస్తుంటాడు. అప్పుడే అక్కడి అడవుల్లో నక్సలైట్ దళాల ఏరివేత కోసమని ప్రత్యేకంగా ఐపీఎస్ అధికారి జార్జ్‌కుట్టి (షైన్ టామ్ చాకో) వస్తాడు. మాస్టార్ (సాయిచంద్) దళానికీ, జార్జ్‌కుట్టీకి మధ్య యుద్ధం కొనసాగుతుండగానే, ఆ ఊరిలోకి ఒరియా అమ్మాయి సితారదేవి (మహిమా నంబియార్) తన తల్లిదండ్రులతో కలిసి వస్తుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన తల్లి సరస్వతమ్మ (రాధికా శరత్‌కుమార్)ని కాపాడిన సితారని చూసి తొలి చూపులోనే కళ్యాణ్ ప్రేమలో పడతాడు. ఆమెతో కలిసి జీవితాన్ని పంచుకోవాలనుకుంటాడు. సితార కోసం చేసిన కొన్ని పనుల వల్ల థియేటర్‌ని నడిపే కళ్యాణ్.. కామ్రేడ్ కళ్యాణ్ అవుతాడు. పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా మారిపోతాడు. అడవిలోని అన్నలకు, కళ్యాణ్‌కు సంబంధమేంటి? తన ప్రేయసి సితార కుటుంబాన్ని కష్టాల నుంచి గట్టెక్కించాడా? సితార కుటుంబం కష్టాల్లో కూరుకుపోవడానికి కారణమేమిటి? అనేది మిగతా స్టోరీ.

రవితేజ కొత్త సినిమా టైటిల్ ఖరారు.. 'తులాభారం'తో వస్తున్న మాస్ మహారాజా!




మాస్ మహారాజా రవితేజ, విభిన్న చిత్రాల దర్శకుడు వివేక్ ఆత్రేయ కలయికలో రాబోతున్న కొత్త సినిమా టైటిల్‌ను చిత్ర బృందం ప్రకటించింది. ఈ చిత్రానికి 'తులాభారం' అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేస్తూ, ఒక ప్రత్యేకమైన టైటిల్ డాక్యుమెంటరీని విడుదల చేసింది. ఈ వినూత్న ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. బ్రిడ్జ్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమా తెరకెక్కుతోంది. వివేక్ ఆత్రేయ తనదైన శైలిలో కథను సిద్ధం చేయగా, రాక్‌స్టార్ వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. రవితేజ మార్క్ ఎనర్జీ, వివేక్ ఆత్రేయ సృష్టించే బలమైన పాత్రలు కలిసి ప్రేక్షకులకు కొత్త అనుభూతినిస్తాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తాజాగా విడుదల చేసిన 'తులాభారం' టైటిల్ డాక్యుమెంటరీ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతోంది. ఇందులో చిత్ర నిర్మాణం, నేపథ్యానికి సంబంధించిన కొన్ని విశేషాలను పంచుకున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియాంక మోహన్, అనశ్వర రాజన్ కథానాయికలుగా నటిస్తుండగా, జేడీ చక్రవర్తి, తరుణ్ భాస్కర్ కీలక పాత్రలు పోషించనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని చిత్ర బృందం పేర్కొంది.

ఎన్టీఆర్ -- ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' షూటింగ్‌పై క్రేజీ అప్‌డేట్.. నవంబర్ నుంచి కొత్త షెడ్యూల్ షురూ!



టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ అయిన 'డ్రాగన్' మూవీ కోసం యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి చిత్ర యూనిట్ నుంచి ఒక ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. గాయం నుంచి కోలుకుంటున్న తారక్ త్వరలోనే మళ్లీ సెట్స్‌లోకి అడుగుపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ అల్యూమినియం ఫ్యాక్టరీలో ఈ చిత్రం కోసం ఒక భారీ సెట్‌ను ఇప్పటికే నిర్మించారు. నవంబర్ మొదటి వారం నుంచి ఈ సెట్‌లో 'డ్రాగన్' కొత్త షెడ్యూల్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు చిత్రంలోని ఇతర ప్రధాన తారాగణంపై కొన్ని కీలకమైన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలను తెరకెక్కించనున్నారు. ఇదిలా ఉంటే, ప్రశాంత్ నీల్ సినిమాలలో ఇప్పటివరకు విజువల్స్ అన్నీ ప్రధానంగా డార్క్, బ్లాక్ అండ్ గ్రే షేడ్స్‌లో ఉండటం తెలిసిందే. అయితే, ఎన్టీఆర్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మాత్రం ఒక ప్రత్యేకత ఉండబోతోందని టాక్. ఈ సినిమాలో వచ్చే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ పూర్తిగా కలర్‌ఫుల్‌గా, సరికొత్త విజువల్ వండర్‌లా సాగుతాయని ప్రచారం జరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, రాక్ స్టార్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. తారక్ కెరీర్‌లో మరో సరికొత్త మైలురాయిగా నిలవబోతున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ తారాస్థాయికి చేరుకుంటున్నాయి.



విజయ్ దేవరకొండ రుద్రతాండవం.. రణబాలిలో ఈ సాంగ్ చూశారా..?

తెలుగు సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రణబాలి' ఒకటి. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో సినిమా ప్రమోషన్స్‌ను మరింత జోరుగా నిర్వహిస్తున్న మేకర్స్.. తాజాగా రెండో పాట 'కోబలి'ని విడుదల చేశారు.

రణబాలి నుంచి రెండో పాట

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన 'రణబాలి' అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్‌ను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముందుగా స్పాటిఫైలో విడుదలైన 'కోబలి' పాట లిరికల్ వీడియోను తాజాగా యూట్యూబ్‌లోనూ విడుదల చేశారు. 'కోబలి' పాట పవర్‌ఫుల్‌గా సాగుతూ ఆకట్టుకుంటోంది. అర్థవంతమైన సాహిత్యం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అజయ్-అతుల్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సినిమా విడుదలకు ముందు వచ్చిన ఈ రెండో పాటతో 'రణబాలి'పై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగే అవకాశం ఉంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com a